వర్క్‌ఫ్రమ్ హోం అంటూ 6 లక్షలు స్వాహా

సిటీబ్యూరో, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): పార్ట్‌టైమ్ వర్క్‌ఫ్రమ్ హోమ్ ఆఫర్ ఇస్తున్నామంటూ ఒక ప్రైవేట్ ఉద్యోగికి సైబర్‌నేరగాళ్లు రూ. 6.3 లక్షలు టోకరా వేశారు. వనస్థలిపురానికి చెందిన ఒక ప్రైవేట్ ఉద్యోగికి వాట్సాప్ నుంచి ఒక మేసేజ్ వచ్చింది, 'గుడ్ గయ్స్ కంపెనీ వర్క్‌ఫ్రమ్ హోమ్ జాబ్ ఆఫర్స్ ఇస్తుంది. ఏ సమయంలోనైనా మీరు వర్క్ చేమొచ్చు' అందులో సారాంశముంది. అందులో ఉన్న నంబర్‌కు బాధితుడు ఫోన్ చేయడంతో ప్రియ అనే పేరుతో ఒక మహిళ మాట్లాడింది. గుడ్ గయ్స్ కంపెనీ నుంచి అకౌంట్ క్రియేట్ చేసి రోజుకు రూ. 1000 నుంచి రూ. 3 వేలు సంపాదించేలా పని ఇస్తామని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను విక్రయించడమే పనంటూ.. సూచించారు. మొదటగా రూ.10 వేల బోనస్ ఆఫర్ ఇస్తున్నామని, దానిని విక్రయిస్తే రూ.1220 లాభం వచ్చే విధంగా చేశారు. రూ.1220 బాధితుడి ఖాతాలో డిపాజిట్ చేయడంతో అదంతా నిజమని నమ్ముతూ దఫ దఫాలుగా రూ. 6,45,107 పెట్టుబడి పెట్టాడు. అయితే అందులో అతనికి రూ. 15,120 మాత్రమే తిరిగి వచ్చాయి, మిగతా రూ. 6,29,987 మోసపోవడంతో బాధితుడు ఎల్బీనగర్‌లోని రాచకొండ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఏకంగా హైటెక్‌సిటీలోనే దొంగ కంపెనీ

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలంటూ
నిరుద్యోగుల నుంచి లక్షల్లో వసూలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): అక్కడ చూస్తే అచ్చు సాఫ్ట్‌వేర్ కంపెనీ సెటప్పే.. అందునా సాఫ్ట్ వేర్ ఆఫీసులుండే హైటెక్ సిటీ కాంప్లెక్స్‌లోనే కంపెనీ.. లోపలికి వెళ్లి చూస్తే అక్కడ పని చేస్తున్నవాళ్లంతా ఏదో చేస్తున్నట్లు హడావిడి.. అచ్చం నిజమైన కంపెనీగా వెబ్ సైట్ రూపకల్పన.. నిరుద్యోగులైన యువతీయువకులకు ఉద్యోగాలిస్తామంటూ ఎర.. తీరా సీన్ కట్ చేస్తే బిచాణా ఎత్తేశాడు. కంపెనీ షట్టర్లు మూసేశాడు. అందినకాడికి దండుకుని పరారయ్యాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలిస్తామంటూ నిరుద్యోగులకు ఎరవేసి లక్షల్లో డబ్బులు వసూలు చేసిన ఘరానా మోసగాడు కలువ భార్గవ్‌ను టాస్క్‌ఫోర్స్, సెంట్రల్ జోన్ పోలీసులు సోమవారం సంయుక్తంగా అరెస్ట్ చేశారు. చింతల్‌కు చెందిన భార్గవ్ ఎంటెక్ పూర్తి చేసి పలు కంపెనీల్లో హెచ్ మేనేజర్‌గా పనిచేశాడు. ఆ సమయంలో ఐటీ కంపెనీల్లో ఉద్యోగ నియామకాలపై అవగాహన పెంచుకున్నాడు. ఆ తర్వాత ఉద్యోగం మానేసి హైదరాబాద్ మాదాపూర్ హైటెక్‌సిటీలో నియోజెన్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ పేరుతో ఓ ఫేక్ ఐటి కంపెనీని స్థాపించాడు. కొంత మంది ఉద్యోగులను నియమించుకుని ఆఫీస్ పేరు, సెటప్ అంతా గూగుల్ సెర్చ్‌లో కనిపించేలా క్రియేట్ చేశాడు. నిరుద్యోగులు ఈ కంపెనీ మంచిదేనను కుని తమ రెజ్యూమె తీసుకుని వారికి ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు చేసి ఆ తర్వాత జాబ్ సెక్యూరిటీ కోసం ఒక్కొక్కరి దగ్గరి నుంచి 1లక్ష నుంచి రెండు లక్షల వరకు వసూలు చేశాడు. ఆ తర్వాత ఫేక్ ఆఫర్, అపాయింట్‌మెంట్ లెటర్లు, ఐడి కార్డులు బాధితులకు ఇచ్చాడు. నాలుగు నెలల తర్వాత కంపెనీ మూసేసి వసూలు చేసిన సొమ్ముతో పరారయ్యాడు. బాధితుల ఫిర్యాదు మేరకు టాస్క్‌ఫోర్స్, సెంట్రల్ జోన్ పోలీసులు పక్కా సమాచారంతో భార్గవ్‌ను అరెస్ట్ చేశారు. లాలాగూడ, జీడిమెట్ల, మాదాపూర్, కల్వకుర్తి పోలీస్‌స్టేషన్లలలో నాలుగు కేసులున్నాయని, ఈ కేసుల్లో భార్గవ్ నిందితుడుగా ఉన్నారని పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి లక్షరూపాయల సొమ్ము, ఐదు ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్స్, రెండు ఫేక్ ఐడి కార్డ్స్, రెండు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. నిరుద్యోగ యువతీయువకులు ఇటువంటి ఫేక్ కంపెనీల వలలో పడి మోసపోవద్దని పోలీసులు సూచించారు.

ఆన్ లైన్ గేమ్ లో డబ్బు లు పోగొట్టుకొని యువకుడు ఆత్మహత్య

మాదాపూర్, ఫిబ్రవరి 17: ఆన్ లైన్‌లో గేమ్‌లు ఆడుతూ డబ్బులు పోగొట్టుకోవడంతో ఓ యువకుడు ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఆదివారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్ స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాలు ప్రకారం... తూర్పు గోదావరి జిల్లాకు చెందిన సిరిసిపల్లి మోహన్ అరవింద్ కుమార్ (22) బతుకుతెరువు కొరకు మాదాపూర్‌లోని ఖానమెట్‌కు వలస వచ్చి ఓ ప్రైవేట్ కంపెనీలో ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా ఆన్‌లైన్‌లో గేమ్‌లు ఆడుతూ వ్యసనానికి బానిసయ్యాడు. రోజూ అదే పనిగా ఆన్‌లైన్‌లో గేమ్‌లు ఆడుతూ స్నేహితుల వద్ద అప్పులు చేయడం మొదలుపెట్టాడు. దీంతో ఉన్న డబ్బులు కాస్త ఆన్‌లైన్ గేమ్‌లో పోగొట్టుకున్నాడు. మనస్తాపానికి గురైన యువకుడు ఈ నెల 16 వ తేదీ మధ్యాహ్నం తాను నివాసం ఉంటున్న ఇంట్లో ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ గేమ్‌లో రూ. 2 లక్షల వరకు డబ్బులు పోగొట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.

● డాక్టర్ రావూస్ ఈఎన్‌టీలో సమావేశం

కూకట్‌పల్లిలోని డాక్టర్ రావూస్ ఈఎన్‌టీ దవాఖానాలో ఏషియన్ ఫసిఫిక్ కాన్ఫరెన్స్ కాక్లియర్ ఇంప్లాంట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు, డాక్టర్లు , సైంటిస్టులు పాల్గొన్నారు. భారతదేశంలో వినికిడి ఆరోగ్య సంరక్షణలో ఒక అద్భుతమైన ముందడుగుగా రావూస్ ఈఎన్‌టీ ఆసుపత్రి వేస్తుందని నిర్వాహకులు తెలిపారు.
- సిటీబ్యూరో, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ)

ప్రాణం తీసిన అతివేగం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్ కు చెందిన రామకృష్ణ మేటి (35), అతని స్నేహితులు తపాస్ గురియా (34), గురువాస్ దాస్ (20) గత కొన్ని ఏళ్ల కిందట నగరానికి వలస వచ్చి పేట్ బషీరాబాద్‌లోని క్రియేషన్ డెకరేషన్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవనం పొందుతున్నారు. కాగా ఆదివారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు కొంపల్లి బ్రిడ్జి పైన డీసీఎం వెహికల్ ఎక్కుతుండగా సుచిత్ర నుండి మేడ్చల్ వెళ్లే దారిలో ఓ గుర్తుతెలియని కారు అతివేగంగా నిర్లక్ష్యంగా వచ్చి డీసీఎం ఎడమవైపు వెళుతూ ముగ్గురు వ్యక్తులను డి కొట్టింది. దీంతో స్థానికులు గాయాల పాలైన వారిని చికిత్స నిమిత్తం సూరారంలోని నారాయణ మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. కాగా రామకృష్ణ తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడి స్నేహితులు తపాస్ గురియా, గురువాస్ దాస్ లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

HDFC BANK We understand your world **HDFC బ్యాంక్ లిమిటెడ్** — **డిమాండ్ నోటీస్**

హెడ్ ఆఫీస్: HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400 013.
రీజినల్ ఆఫీస్: HDFC బ్యాంక్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్, బ్యాంక్ హౌస్, ఇం.నెం. 6-3-246 మరియు 6-3-244/A, 3వ అంతస్తు, రోక్సానా పల్లాడియం, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడే SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

HDFC బ్యాంక్ లిమిటెడ్ నుండి వారు పొందిన రుణ సదుపాయం/లు తిరిగి చెల్లించుటలో విఫలమైన మరియు వారి రుణ ఖాతా **18-06-2024**న నిరర్థక ఆస్తి **(NPA)**గా వర్గీకరించబడిన దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు తనఖాదారులకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద **HDFC బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారియగు దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, చివరిగా తెలిసిన వారి చిరునామాలకు (సదరు నోటీసు) **01-02-2025**న సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీ చేశారు. కానీ, వాటిలో కొన్ని అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన, వారికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) & తనఖాదారులకు తెలియజేయడమైనది.

రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా/రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేది & NPA తేదీతో మొత్తం
1. **మెసర్స్ KSM కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత)**, గతంలో మెసర్స్ KSM కమోడిటీస్ లిమిటెడ్, గతంలో మెసర్స్ KSM ఇన్‌ఫోటెక్ లిమిటెడ్, నమోదిత కార్యాలయం: ఇం.నెం.298, లక్ష్మీ నిలయం, లాల్‌బజార్, సికింద్రాబాద్, తెలంగాణ-500004, ఫోన్ నెం.: 9030985039, ఇమెయిల్ ఐడి: k.sravanth@gmail.com. మరియు **మెసర్స్ KSM కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్**, గతంలో మెసర్స్ KSM కమోడిటీస్ లిమిటెడ్, గతంలో మెసర్స్ KSM ఇన్‌ఫోటెక్ లిమిటెడ్, ఇం.నెం.8-3-224/8/10-1, ఫ్లాట్ నెం.ఇ-69, మధురానగర్, 3వ అంతస్తు, వెల్లంకి ఫుడ్స్ రోడ్, మధురానగర్, సర్కిల్-21, హైదరాబాద్, తెలంగాణ-500038, ఫోన్ నెం.: 9030985039, ఇమెయిల్ ఐడి: ksminfotek@gmail.com. 2. **శ్రీ శ్రవంత్ కుమ్మిత (గ్యారంటార్), తండ్రి శ్రీ వీర వెంకట సుబ్బ శివ క్రిష్ణ మూర్తి కుమ్మిత**, ఫ్లాట్ నెం.జి1, ప్లాట్ నెం.సి89, ఇం.నెం.8-3-224, వోర టవర్స్, యూసుఫ్‌గూడ రోడ్, రిలయన్స్ ఫ్రెష్ ఎదురుగా, అమీర్‌పేట్, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500038. ఫోన్ నెం.9030985039. 3. **శ్రీ స్వరూప్ కుమ్మిత (గ్యారంటార్), తండ్రి శ్రీ వీర వెంకట సుబ్బ శివ క్రిష్ణ మూర్తి కుమ్మిత**, ఫ్లాట్ నెం.జి1, ప్లాట్ నెం.సి89, ఇం.నెం.8-3-224, వోర టవర్స్, యూసుఫ్‌గూడ రోడ్, రిలయన్స్ ఫ్రెష్ ఎదురుగా, అమీర్‌పేట్, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500038. ఫోన్ నెం.8247826784. 4. **శ్రీమతి సరస్వతి కుమ్మిత (గ్యారంటార్), C/o K.V.V.S.S క్రిష్ణ మూర్తి**, ఫ్లాట్ నెం.జి1, ప్లాట్ నెం.సి89, ఇం.నెం.8-3-224, వోర టవర్స్, యూసుఫ్‌గూడ రోడ్, రిలయన్స్ ఫ్రెష్ ఎదురుగా, అమీర్‌పేట్, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500038. ఫోన్ నెం.9989999556.	**డిమాండ్ నోటీసు తేది: 01-02-2025**, డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం **రూ. 3,31,81,638.47 (మూడు కోట్ల ముప్పై ఒక్క లక్షల ఎనభై ఒక్క వేల ఆరు వందల ముప్పై ఎనిమిది రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే)** మరియు **01-02-2025** నుండి అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥ NPA తేది: **18-06-2024.**

క్ర.సం.	స్థిరాస్తి వివరణ	తనఖాదారు
1	**(SRO వనపర్తి యొక్క రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4621/2011 ద్వారా కవర్ చేయబడినది):** మెసర్స్ KSM ఇన్‌ఫోటెక్ లిమిటెడ్, ఇప్పుడు **మెసర్స్ KSM కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ గా పిలువబడుతుంది** పేరున గల, మహబూబ్‌నగర్ జిల్లా, అడ్డకల్ మండలం, కటవరం గ్రామం వద్ద గల, సర్వే నెం.36లో ఎక.12.32 గుంటలలో ఎక.06.16 గుంటలు విస్తీర్ణం భూమి యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: శాఖాపూర్ గ్రామ ప్రజలకు చెందిన భూమి, దక్షిణం: శ్రీవాస స్పిన్నర్స్ లిమిటెడ్‌కు చెందిన సర్వే నెం.36, తూర్పు: ఎల్లాగౌడ్ మరియు బ్రదర్స్ యొక్క సర్వే నెం.37లో భూమి, పడమర: సర్వే నెం.28	మెసర్స్ KSM ఇన్‌ఫోటెక్ లిమిటెడ్, ఇప్పుడు **మెసర్స్ KSM కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ గా పిలువబడుతుంది**

ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత, హామీదారు(లు) & తనఖాదారు(ల)ను కోరడమైనది, లేనియెడల SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద 60 రోజులు దాటిన తరువాత తదుపరి చర్య తీసుకోబడును.
సెక్యూరిటీలను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13లో సబ్-సెక్షన్ 8లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీత(లు), హామీదారు(లు) & తనఖాదారు(లు)ను కోరడమైనది.
తేది: 18-02-2025 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం: హైదరాబాద్ **HDFC బ్యాంక్ లిమిటెడ్**

ఫామ్‌ప్లాట్లు అమ్మడానికి వీల్లేదు

హైడ్రా కమిషనర్ రంగనాథ్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 17(నమస్తే తెలంగాణ): నగరశివారులో ఫామ్‌ప్లాట్ల పేరిట అమ్మకాలు జరుగుతున్నాయని, వీటిని కొన్నవారు తర్వాత ఇబ్బందులు పడుతున్నారని, ఫామ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్‌పై నిషేధం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అమ్మకాలు జరుగుతున్నాయని తమకు ఫిర్యాదులు అందినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మున్సిపల్ యాక్ట్ 2019, తెలంగాణ పంచాయత్‌రాజ్ చట్టం 2018లో పొందుపరిచిన విధంగా ఎక్కడా ఫామ్ ప్లాట్లు అమ్మడానికి వీలు లేదని, ఫామ్‌ల్యాండ్ అంటే 2వేల చదరపు మీటర్లు లేదా ఇరవై గుంటల స్థలం ఉండాలని ప్రభుత్వం నిర్దేశించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు ఫామ్‌ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయరాదని, 2020 జీవో నెంబర్ 131 ప్రకారం అనధికార లేఅవుట్ల ప్లాట్లలో నిర్మించడానికి ఎలాంటి అనుమతులు ఇచ్చేది లేదని ప్రభుత్వం స్పష్టం చేసిందని రంగనాథ్ తెలిపారు. అందుకే ఫామ్‌ల్యాండ్స్ విషయంలో ప్రజలు హైడ్రా సూచనలు పాటించాలని రంగనాథ్ అన్నారు. కాగా సోమవారం బుద్ధభవన్ లోని హైడ్రా ప్రజావాణికి వివిధ సమస్యలపై 64 ఫిర్యాదులు వచ్చాయి. తమ కాలనీలకు వెళ్లేందుకు వీలు లేకుండా కొంత మంది కాలనీ వాసులు చుట్టూ ప్రహరీలు నిర్మించుకుంటున్నారంటూ పలువురు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన రంగనాథ్ రహదారులకు అడ్డంగా నిర్మాణాలు, ప్రహరీలు నిర్మించి ప్రజలను ఇబ్బంది పెడుతున్న వాటిని ప్రాధాన్యాంశాలుగా పరిగణించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన రంగనాథ్ ఆన్‌లైన్‌లో గూగుల్ మ్యాప్స్ ద్వారా ఆక్రమణలపై ఫిర్యాదుదారులతో చర్చించి తగిన చర్యలకు అధికారులను ఆదేశించారు.

అందుకే తాతను చంపేశా

సిటీబ్యూరో/ఖైరతాబాద్, ఫిబ్రవరి 17(నమస్తేతెలంగాణ): తనను యూ బెగ్గర్ అంటూ ప్రతీరోజూ తన తాత జనార్దన్‌రావు అవమానించేవాడని, ఏ రోజూ తనను సొంత మనిషిగా చూడలేదని, అందరి కంటే హీనంగా చూస్తూ దారుణంగా వ్యవహరించేవాడని అందుకే తాతను హత్య చేశానని పారిశ్రామిక వేత్త చంద్రశేఖర జనార్దన్‌రావు హత్య కేసు నిందితుడు, ఆయన మనుమడు కీర్తితేజ పోలీసుల ముందు వెల్లడించారు. ఐదు రోజుల పాటు కీర్తితేజను పోలీస్ కస్టడీలో హత్యకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు ప్రశ్నించారు. సోమవారంతో కీర్తితేజ పోలీస్ కస్టడీ ముగిసింది. సీఐ శోభన్ తెలిపిన వివరాల ప్రకారం తాతను ఎందుకు హత్య చేయాల్సి వచ్చింది.. హత్య అనంతరం తప్పించుకునేందుకు చేసిన ప్రయత్నాలను కీర్తితేజ వివరించాడు. కుటుంబంలో ఒక సభ్యుడుగా తనను ఎప్పుడూ చూసేవాడు కాదని, ప్రతీరోజూ తనను బెగ్గర్ అంటూ సంబోదించడమే కాకుండా ఆఫీసుకు వెళ్తే అక్కడ కూడా అవమానించేవారని, దీంతో స్టాఫ్ కూడా తనను చిన్నచూపు చూసేవారంటూ తెలిపాడు. ఆస్తి పంపకాలు పదవుల కేటాయింపుల్లోనూ తనను తక్కువ చేశాడని అప్పటినుంచి తనకు, తాతకు మధ్య గొడవలు పెరిగాయని చెప్పాడు. హత్య జరిగిన రోజు తనకు తాతకు మధ్య పెద్ద ఎత్తున గొడవ జరిగిందని కోపంతో కత్తితో కసితీరా పొడిచి చంపేశానని తెలిపాడు. నిందితుడిని విచారణ అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

యువకుడి హత్య

మేడ్చల్, ఫిబ్రవరి 17 : మేడ్చల్‌లో మరో దారుణం జరిగింది. మైనర్ బాలుడు తన మేనత్త కొడుకును మెడ నరికి కిరాతకంగా హత్య చేశాడు. ఆదివారం నాటి ఘటనతో మేడ్చల్ ఒక్కసారిగా ఉలిక్కి మరో హత్య ఘటన జరగడం భయాందోళనకు గురి చేస్తుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మేడ్చల్ పట్టణంలోని కిష్టాపూర్ రోడ్డులో ఉన్న ఒక ఇంట్లో రాధ తన తండ్రి జంగయ్య, ఇద్దరు కొడుకులు శ్రీనివాస్, వెంకటరణ(30), తమ్ముని కొడుకు (16)తో కలిసి నివాసం ఉంటున్నారు. కిష్టాపూర్‌లోని అర్చన కాలనీలో ఉన్న శివాలయంలో వెంకటరమణ అర్చకుడిగా పని చేసేవాడు. అయితే కొంత కాలంగా మద్యానికి బానిసై అతను అర్చక వృత్తిని వదిలి కుటుంబ సభ్యులను వేధిస్తున్నాడు. మతిస్థిమితం లేని శ్రీనివాస్‌తో పాటు తల్లి, మేనమామ కొడుకుతో గొడవ పడుతున్నాడు. దాడులకు పాల్పడిన ఘటనలు కూడా ఉన్నాయి. అతని తీరుతో విసిగిపోయిన మైనర్ తీవ్ర కోపంతో ఉన్నాడు. ఆదివారం సైతం ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఇది మనస్సులో పెట్టుకున్న బాలుడు ఆదివారం రాత్రి మద్యం తాగి వచ్చి పడుకున్న వెంకటరమణను కత్తితో మెడపై నరికి చంపాడు. సోమవారం సమాచారం అందుకున్న ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ సత్యనారాయణ ఘటనా స్థలికి వెళ్లి విచారణ జరిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE



★మీ బంగారం మణప్పురం ముత్తూట్ మార్వాడీ షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్న మా డబ్బుతో, విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్ NT-330701

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

OLD AGE HOME



★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

PLOT FOR SALE



★HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214. NT-327471

★ఆర్గానిక్ ఫార్మ్‌ల్యాండ్, నియర్ యాదగిరిగుట్ట for S.Y. 2,999/- available 5 గుంట, 10 గుంటలు 1/2 ఎకరా 1 ఎకరా మోర్ కాంటాక్ట్ డీటెయిల్స్.6304274859. NT-326649

★Srisailam Highway DTCP / Rera / Bank Loan Fecelities Commercial / Residential 100 Feet Road Facing Ready to Construction Plots. Ph: 8247506883 / 6301885921. NT-329085

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీ, ఫాస్ట్‌గా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర॥ 9396882299. NT-329051

★ఘట్‌కేసర్ @ ఔషాపూర్, కొండమడుగు మరియు బీబీ నగర్ వద్ద HMDA Plots & కమర్షియల్ Plots తక్కువ రేట్‌లో కలవు. Ph: 9704695889. NT-330555

WANTED



★సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329207

★Wanted Marketing Associates/ Excutives/Telecallers for Sri Sai Suman Developers Earn Good income. 8247506883 / 6301885921. NT-329086

★Rs. 10,000/- PM శాలరీ, వాచ్‌మ్యాన్ Cum సూపర్‌వైజర్ @ అమన్‌గల్ ఫంక్షన్ హాల్ కొరకు కావలెను (Hyd నుండి 60 కి.మీ.). ఇంటర్, 50 సం॥లోపు & రూమ్ వసతి. ఫోన్: 9441015605. NT-329061

WANTED TEACHERS

★Voxpop International School @ Miyapur is hiring Qualified, Trained & Experienced Teachers for All Subjects from PP to X Grade with decent Salary. Graduates & Post Graduates with PPTC, B.Ed. & 5 yrs. Experience can Walk-in: PP & Primary: 1/03/2025 & 2/03/2025: 9 am-2 pm Middle & Higher: 8/03/2025 & 9/03/2025: 9 am-2 pm. Ph: 9701511567. NT-327032

WANTED SECURITY GUARDS

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + Food + వసతి. స్టేషన్ (లేదా) గ్రామ సర్పంచి నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J. మూర్తి, 9849079995, 9848503670. NT-327487

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

CHANGE OF NAME

★I, RAMEELA EDALA, W/o. Abhilash Raavi, R/o. Flat No. 607, Aparna Hights-2, Kondapur, Serilingampally, Ranga Reddy-500 084, Telangana State, India, have Changed My Name to RAMEELA RAAVI. NT-41296

★I, TVNSBT SUNDARY (Old Name) (SSC Marks List), Age: 47 Yrs., Occ: Home Maker, R/o. 2-16-95/1, Rd. No. 2, Prashanth Nagar, Uppal, Medchal-Malkajgiri Dist-500 039, T.S. Hereby declare that I have Changed My Name as KESARAJU BALA TRIPURA SUNDARI (NEW Name) (Aadar/Pan Card), W/o. K.V.S. Sreedhar. NT-329109

CHANGE OF NAME

★I, BODDUPALLY PUSHPA LATHA, D/o. Sugreevulu Boddupally, R/o. 3-16-112/2/85/1, Ram Reddy Nagar, Ramanthapur, Amberpet, Hyderabad-500 013, have Changed My Name to BODDUPALLY POOJITHA for all purposes. NT-329049

★I, DANOLA VEERESH, S/o. Danola Munappa, R/o. H.No. 42-161, M.G. Nagar, Moula-ali, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, TG-500 040. My Daughter's Original Name DANOLA NANDINI. I intended to Change My Daughter's Name from DAANA NANDINI to DANOLA NANDINI for all future purpose. NT-329050

★I, POLAGONI SHANKAR, S/o. Polagoni Rajalingam, R/o. 2-55/2, Yamnampet, Ghatkesar, Medchal-Malkajgiri Dist. I have Changed My Name from POGULAGONY SHANKAR to POLAGONI SHANKAR, S/o. Polagoni Rajalingam for all purpose. NT-329110

LOST

★I, K.ENGINEER, S/o. M.Kesavan, 53 Yrs., Government Employee, R/o. Plot No. 28, AFOCHS Colony, Vayupuri, Hyderabad-500 094, Aadhaar No. 6454 4587 8665, TS. As per Affidavit I have Lost My Original Sale Deed Document No. 1420/2008, Dated 28th March 2008, Registered at SRO Malkajgiri, while shifting My Residence to Plot No. 28, Vayupuri, Hyderabad. If found, Call: 9941945175. NT-99868

★I, MOHAMMED NADEEM UDDIN, S/o. Mohammed Saleem Uddin, R/o. H.No. 1-30, Peeramcheruvu Vill., Bandlaguda Jagir, Gandipet (M), R.R. Dist., TS-500 091. Lost My Original Passport No: V9674030, while shifting House at Peeramcheruvu area. If anyone found, pls. Cont: 8074374679. NT-327035

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ఫారం నెం. URC-2

కంపెనీల చట్టం, 2013లోని (సెక్షన్ 374 (b) కు అనుగుణంగా) చాప్టర్ XXI లోని పార్ట్ I మరియు కంపెనీస్ (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014లోని రూల్ 4(1) క్రింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇస్తూ ప్రకటన

"వాసవి AVR అసెట్స్ LLP (LLPIN: ACG-1991)" LLPను కంపెనీ లిమిటెడ్ బై షేర్స్‌గా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI లోని పార్ట్ I క్రింద నమోదు కావచ్చునని **సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నం. 6,7,8, సెక్టార్ 5, IMT మానేసర్, జిల్లా గుర్గావ్ (హర్యానా), పిన్ కోడ్ - 122 050** వద్ద కంపెనీల రిజిస్ట్రార్‌కు ఇప్పటినుండి పదిహేను రోజుల తర్వాత మరియు ముప్పై రోజుల గడువు ముగిసేలోగా దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించబడినదని కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366లోని సబ్-సెక్షన్ (2)కు అనుగుణంగా నోటీసు ఇవ్వడమైనది.

2. **కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నాయి:**

1. ఎవరేని వ్యక్తి(ల)తో లేదా కార్పొరేట్ సంస్థ లేదా భాగస్వామ్య సంస్థతో సింగిల్‌గా లేదా ఉమ్మడిగా లేదా భాగస్వామ్యంలో ఏదేని భూమి, భూమి ప్లాట్ (ట్లు) లేదా స్థిరాస్తిని కొనుగోలు చేయుట మరియు పైన తెలిపిన విధంగా సింగిల్‌గా లేదా ఉమ్మడిగా లేదా భాగస్వామ్యంలో దానిపై నివాస, కమర్షియల్ కాంప్లెక్స్ లేదా కాంప్లెక్స్(లు) నిర్మాణం మరియు అభివృద్ధి చేయడం, కార్యాలయాలు గల సదరు భవనం(లు)లో గల వ్యక్తిగత యూనిట్లలో అద్దె నుండి ఆదాయం పొందుట లేదా స్వంతంగా ఉపయోగించుట లేదా విక్రయించుట.
2. ఇండియాలో ఎక్కడైనా, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లేదా బయట లేదా ఇతర స్థానిక సంస్థల ఇండస్ట్రియల్, కమర్షియల్, రెసిడెన్షియల్ లేదా ఫామ్ ల్యాండ్స్, ప్లాట్లు, భవనాలు, ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్స్ లేదా ఏరియాలతో సహా ఏదేని చరాస్తి లేదా స్థిరాస్తిని కొనుగోలు చేయుట, దానిని తగిన ప్లాట్లుగా విభజించడం మరియు నివాస ఇండ్లు, బంగ్లాలు, వ్యాపార ఆవరణ మరియు కాలనీలుగా నిర్మాణం/బిల్డింగ్ కొరకు సదరు ప్లాట్లను విక్రయించుట లేదా అద్దెకు ఇచ్చుట మరియు దానిని విక్రయించుట లేదా అద్దెకు ఇచ్చుట మరియు ఏకమొత్తంలో లేదా సులభ వాయిదాల్లో లేదా అద్దె కొనుగోలు వ్యవస్థ మరియు ఇతరత్రాలో వ్యయంను రాబట్టుకొనుట.
3. బిల్డర్స్, కాంట్రాక్టర్స్, ఆర్కిటెక్ట్స్, ఇంజినీర్స్, ఎస్టేట్ ఏజెంట్స్, డెకరేటర్స్ మరియు సర్వేయర్లు వంటి వ్యాపారం చేపట్టుటకు కొనుగోలు చేయుట, విక్రయించుట మరియు ఇతరత్రా.
4. రీసేల్ మరియు భూమి మరియు ఇండ్లు మరియు ఇతర స్థిరాస్తి మరియు అందలి ఏదేని ప్రయోజనంలో ట్రేడ్ చేయుటకు కొనుగోలు చేయుట మరియు ఫ్రీహోల్డ్ మరియు లీజ్‌హోల్డ్ గ్రౌండ్ రెంట్స్‌లో కల్పించుట, విక్రయించుట మరియు వ్యవహరించుట మరియు రియల్ కాని లేదా పర్సనల్‌గాని భూమి మరియు ఇంటి ఆస్తి మరియు ఏదేని ఇతర స్థిరాస్తితో విక్రయం లేదా ఇతరత్రా ట్రేడ్‌లో వ్యవహరించుట.
5. మున్సిపల్ కార్పొరేషన్ లోపల లేదా వెలుపల లేదా అటువంటి ఇతర ప్రాంతీయ సంస్థలలో ఇండ్లు, బిల్డింగ్, మార్కెట్, షాపులు, ఇండస్ట్రియల్ షెడ్లు మరియు ప్లాట్లు వంటి ఏదేని స్థిరాస్తిలో ప్రయోజనం పొందుటకు కొనుగోలు చేయుట, విక్రయించుట లేదా ఇతరత్రా మరియు ఈ ఏరియాలలో రోడ్లు, డ్రెయిన్లు, నీటి సరఫరా, విద్యుత్ మరియు లైట్ ఏర్పాటుచేయుట, దానిని తగిన ప్లాట్లుగా విభజించడం మరియు ఇంప్రూమెంట్ ట్రస్ట్స్, డెవలప్‌మెంట్ బోర్డులు మరియు మున్సిపల్ బోర్డులచే ఆమోదించబడిన పథకాలకు అనుగుణంగా కార్మికులకు బిల్డింగ్, ఇండ్లు, బంగ్లాలు మరియు కాలనీల కొరకు ప్రజలకు సదరు ప్లాట్లను అద్దెకు ఇచ్చుట లేదా విక్రయించుట. ప్రజలకు అద్దెకు ఇచ్చుట లేదా విక్రయించుటకు మరియు ఏకమొత్తంలో లేదా ఇండియాలో లేదా విదేశాల్లో ఏదేని హౌసింగ్ స్కీమ్‌ను ప్రారంభించుటలో వ్యయంను రాబట్టుకొనుట.

3. ప్రతిపాదిత కంపెనీ యొక్క ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని నమోదిత కార్యాలయం: **4వ అంతస్తు, వాసవి కార్పొరేట్ బిల్డింగ్, రోడ్ నెం.12, భోలానగర్, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034** వద్ద తనిఖీ చేసుకొవచ్చును.
4. ఈ దరఖాస్తుకు అభ్యంతరం తెలిపే ఎవరైనా వ్యక్తి తమ అభ్యంతరాన్ని వ్రాతపూర్వకంగా రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నం. 6,7,8, సెక్టార్ 5, IMT మానేసర్, గుర్గావ్ జిల్లా (హర్యానా) -122050 వారికి నమోదిత కార్యాలయం వద్ద కంపెనీకి ఒక కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోగా తెలుపవచ్చును.

వాసవి AVR అసెట్స్ LLP తరపున దరఖాస్తుదారుల పేరు
సం/-
తేది: 17.02.2025 — 1. **ఎర్రం విజయ్ కుమార్** (నిర్దిష్ట భాగస్వామి)
ప్రదేశం: హైదరాబాద్ — 2. **వెంకటేశ్వర్ రెడ్డి అట్టిగడ** (నిర్దిష్ట భాగస్వామి)

బహిరంగ ప్రకటన
మోకిల గ్రామం, శంకర్‌పల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ

యావన్మందికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **వేదాంత ఫౌండేషన్,** సర్వే నం. 1007, 1008, 1009 మరియు 1010, ఉప్పరపల్లి, షమీర్ పేట్, మేడ్చల్, తెలంగాణ, ఇండియా వారు దిగువ షెడ్యూలులో తెల్పిన ఆస్తి కొరకు దాని యజమాని **శ్రీమతి చింతల విజయలక్ష్మి,** W/o. చింతల కోటేశ్వర్ రావు మరియు ఇద్దరు కుమారులు, R/o H.No.16-11-405/80, మూసారాంబాగ్, SBI ఆఫీసర్స్ కాలనీ, హైదరాబాద్ - 500036 తెలంగాణ రాష్ట్రం వారి పేరిట విలువైన **దీర్ఘకాలిక లీజు ఒప్పందాన్ని** కుదుర్చుకున్నారు. సదరు ఆస్తి మీద ఏదేని ఆక్షేపణ/ క్లెయిమ్/ హక్కు/ ధారణాధికారం/ తనఖా / టైటిల్లల ఎవరేని వ్యక్తులు/ సంస్థలు ఈ ప్రకటన ప్రచురణ **తేది నుండి 7(ఏడు) రోజుల్లోగా** తమ క్లెయిమ్‌కు మద్దతుగా సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకం దారును సంప్ర దించవలెను. లేనియెడల నా క్లయింటు సదరు ఆస్తిపై క్లెయిమ్‌లేవీ లేవని భావిస్తారు. ఆ తర్వాత ఎట్టి క్లెయిమ్‌లు అంగీకరించబడవు.

ఆస్తి షెడ్యూల్
తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మండలం, మోకిలా గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 147/U3; 147/U2; 147/U1; 147/EE; 147/E; 147/AA మరియు 147/A లోని **6776 చదరపు గజాల విస్తీర్ణం** స్థలంకు సరిహద్దులు: **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ఎం. చంద్రయ్య భూమి, **తూర్పు:** డాక్టర్ జి.జి.రెడ్డి భూమి. సర్వే నెం. 149/భాగం, **పశ్చిమం :** ఎం. నర్సింలు మరియు ఇతరుల భూమి.
సం/-
ఐ. శ్రీనివాస మూర్తి - అడ్వకేట్ & ఐపి అటార్నీ
విల్లా నెం.64, లక్ష్మీ ఎలైట్ విల్లాస్, వంపుగూడ, కాప్రా, సికింద్రాబాద్-500062.
మొబైల్: 85228 11197.

బహిరంగ ప్రకటన
మోకిల గ్రామం, శంకర్‌పల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ

యావన్మందికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **వేదాంత ఫౌండేషన్,** సర్వే నం. 1007, 1008, 1009 మరియు 1010, ఉప్పరపల్లి, షమీర్ పేట్, మేడ్చల్, తెలంగాణ, ఇండియా వారు దిగువ షెడ్యూలులో తెల్పిన ఆస్తి కొరకు దాని యజమాని **1-మహమ్మద్ నిజాముద్దీన్, S/o. మహ్మద్ రుహుల్లా,** 2-మహమ్మద్ అహ్మద్, S/o. మహ్మద్ రుహుల్లా, 3-మహమ్మద్ అబ్దుల్లా, S/o. మహ్మద్ రుహుల్లా, 4. మహ్మద్ రహమతుల్లా, S/o. మహ్మద్ రుహుల్లా, మరియు వారి కుటుంబ సభ్యులు 14 మంది, R/o మోకిల గ్రామం, శంకర్ పల్లి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వారి పేరిట విలువైన **దీర్ఘకాలిక లీజు ఒప్పందాన్ని** కుదుర్చుకున్నారు. సదురు ఆస్తి మీద ఏదేని ఆక్షేపణ/ క్లెయిమ్/ హక్కు/ ధారణాధికారం/ తనఖా / టైటిల్లల ఎవరేని వ్యక్తులు/ సంస్థలు ఈ ప్రకటన ప్రచురణ **తేది నుండి 7(ఏడు) రోజుల్లోగా** తమ క్లెయిమ్‌కు మద్దతుగా సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకం దారును సంప్రదించ వలెను. లేనియెడల నా క్లయింటు సదరు ఆస్తిపై క్లెయిమ్‌లేవీ లేవని భావిస్తారు. ఆ తర్వాత ఎట్టి క్లెయిమ్‌లు అంగీకరించ బడవు.

ఆస్తి షెడ్యూల్
తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మండలం, మోకిలా గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద సర్వేనెం. 148/E/1/1/1/1/1; 148/AA/1/1/1; 148/AA/1/3/1 మరియు 148/EE/1/1/1లోని **37,147 చదరపు గజాల విస్తీర్ణం** స్థలంకు సరిహద్దులు: **ఉత్తరం:** నిజాంపేట దాసు మరియు ఇతరుల భూమి, **దక్షిణం:** చల్మా రెడ్డి మరియు ఇతరుల భూమి, **తూర్పు:** ఇప్పటికే ఉన్న రహదారి మరియు ఇతరుల భూమి, **పశ్చిమం:** చల్మా రెడ్డి మరియు ఇతరుల భూమి
సం/-
ఐ. శ్రీనివాస మూర్తి - అడ్వకేట్ & ఐపి అటార్నీ
విల్లా నెం.64, లక్ష్మీ ఎలైట్ విల్లాస్, వంపుగూడ, కాప్రా, సికింద్రాబాద్-500062.
మొబైల్: 85228 11197.

బహిరంగ ప్రకటన
మోకిల గ్రామం, శంకర్‌పల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ

యావన్మందికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **వేదాంత ఫౌండేషన్,** సర్వే నం. 1007, 1008, 1009 మరియు 1010, ఉప్పరపల్లి, షమీర్ పేట్, మేడ్చల్, తెలంగాణ, ఇండియా వారు దిగువ షెడ్యూలులో తెల్పిన ఆస్తి కొరకు దాని యజమాని **శ్రీ నిజాంపేట శ్రీనివాస్ అలియాస్ నిజాంపేట శ్రీను S/o.** నిజాంపేట దేవయ్య, శ్రీమతి ఆలూరు సుక్కమ్మ అలియాస్ నిజాంపేట సుక్కమ్మ, D/o. నిజాంపేట దేవయ్య, శ్రీ. నిజాంపేట దాసు, S/o. నిజాంపేట దేవయ్య మరియు వారి కుటుంబ సభ్యులు 8 మంది, R/o మోకిల గ్రామం, శంకర్‌పల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వారి పేరిట విలువైన **దీర్ఘకాలిక లీజు ఒప్పందాన్ని** కుదుర్చు కున్నారు. సదరు ఆస్తి మీద ఏదేని ఆక్షేపణ/ క్లెయిమ్/ హక్కు/ ధారణాధికారం/ తనఖా / టైటిల్లల ఎవరేని వ్యక్తులు/ సంస్థలు ఈ ప్రకటన ప్రచురణ **తేది నుండి 7(ఏడు) రోజుల్లోగా** తమ క్లెయిమ్‌కు మద్దతుగా సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకం దారును సంప్ర దించవలెను. లేనియెడల నా క్లయింటు సదరు ఆస్తిపై క్లెయిమ్‌లేవీ లేవని భావిస్తారు. ఆ తర్వాత ఎట్టి క్లెయిమ్‌లు అంగీకరించబడవు.

ఆస్తి షెడ్యూల్
తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మండలం, మోకిలా గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. **135/ అ1/1అ/1/1, 135/ అ1/2అ/1, 135/ అ3/1లోని 8581.35 చదరపు గజాల విస్తీర్ణం** స్థలంకు సరిహద్దులు: **ఉత్తరం:** డాక్టర్ శ్రీనివాస్ రాజశేఖర్, వై. కమలమ్మ, కవిత మరియు ఇతరుల భూమి, **దక్షిణం:** నిజాముద్దీన్ మరియు అతని సోదరుల భూమి సర్వే నెం. 148, **తూర్పు:** సి.శ్రీనివాస్ రెడ్డి తదితరుల భూమి సర్వే నెం. 135, **పశ్చిమం:** పొరుగు వారి భూమి సర్వే నెం. 135.
సం/-
ఐ. శ్రీనివాస మూర్తి - అడ్వకేట్ & ఐపి అటార్నీ
విల్లా నెం.64, లక్ష్మీ ఎలైట్ విల్లాస్, వంపుగూడ, కాప్రా, సికింద్రాబాద్-500062.
మొబైల్: 85228 11197.

బహిరంగ ప్రకటన
మోకిల గ్రామం, శంకర్‌పల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ

యావన్మందికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **వేదాంత ఫౌండేషన్,** సర్వే నం. 1007, 1008, 1009 మరియు 1010, ఉప్పరపల్లి, షమీర్ పేట్, మేడ్చల్, తెలంగాణ, ఇండియా వారు దిగువ షెడ్యూలులో తెల్పిన ఆస్తి కొరకు దాని యజమాని **శ్రీమతి యెలిమల కమలమ్మ,** W/o. యెలిమల దాస్ మరియు యెలిమల దాస్, R/o H.No. 4-68, మోకిల గ్రామం, శంకర్‌పల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వారి పేరిట విలువైన **దీర్ఘకాలిక లీజు ఒప్పందాన్ని** కుదుర్చు కున్నారు. సదరు ఆస్తి మీద ఏదేని ఆక్షేపణ/ క్లెయిమ్/ హక్కు/ ధారణాధి కారం/ తనఖా / టైటిల్లల ఎవరేని వ్యక్తులు/ సంస్థలు ఈ ప్రకటన ప్రచురణ **తేది నుండి 7(ఏడు) రోజుల్లోగా** తమ క్లెయిమ్‌కు మద్దతుగా సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకం దారును సంప్రదించవలెను. లేనియెడల నా క్లయింటు సదరు ఆస్తిపై క్లెయిమ్‌లేవీ లేవని భావిస్తారు. ఆ తర్వాత ఎట్టి క్లెయిమ్‌లు అంగీకరించబడవు.

ఆస్తి షెడ్యూల్
తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మండలం, మోకిలా గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. **135/ఇ1/1అ/2, 363 చదరపు గజాల విస్తీర్ణం** స్థలంకు సరిహద్దులు: **ఉత్తరం:** హైదరాబాద్ నుండి శంకర్‌పల్లి రోడ్డు, **దక్షిణం:** నిజాంపేట్ దాస్ మరియు ఇతరుల భూమి, **తూర్పు:** మురికి వెంకట్ భూమి **పశ్చిమం:** 15 అడుగుల రోడ్డు.
సం/-
ఐ. శ్రీనివాస మూర్తి - అడ్వకేట్ & ఐపి అటార్నీ
విల్లా నెం.64, లక్ష్మీ ఎలైట్ విల్లాస్, వంపుగూడ, కాప్రా, సికింద్రాబాద్-500062.
మొబైల్: 85228 11197.

బహిరంగ ప్రకటన
మోకిల గ్రామం, శంకర్‌పల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ

యావన్మందికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **వేదాంత ఫౌండేషన్,** సర్వే నం. 1007, 1008, 1009 మరియు 1010, ఉప్పరపల్లి, షమీర్ పేట్, మేడ్చల్, తెలంగాణ, ఇండియా వారు దిగువ షెడ్యూలులో తెల్పిన ఆస్తి కొరకు దాని యజమాని **శ్రీమతి కవిత పీరంపల్లి** ఆమె భర్త పీరంపల్లి సుధాకర్, R/o H.No.3-68, మోకిల గ్రామం, శంకర్‌పల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వారి పేరిట విలువైన **దీర్ఘకాలిక లీజు ఒప్పందాన్ని** కుదుర్చు కున్నారు. సదరు ఆస్తి మీద ఏదేని ఆక్షేపణ/క్లెయిమ్/ హక్కు/ ధారణా ధికారం/ తనఖా / టైటిల్లల ఎవరేని వ్యక్తులు/ సంస్థలు ఈ ప్రకటన ప్రచురణ **తేది నుండి 7(ఏడు) రోజుల్లోగా** తమ క్లెయిమ్‌కు మద్దతుగా సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకం దారును సంప్రదించవలెను. లేనియెడల నా క్లయింటు సదరు ఆస్తిపై క్లెయిమ్‌లేవీ లేవని భావిస్తారు. ఆ తర్వాత ఎట్టి క్లెయిమ్‌లు అంగీకరించబడవు.

ఆస్తి షెడ్యూల్
తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మండలం, మోకిలా గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద సర్వేనెం. **135/ఇ1/1అ/1/1/1/1** లోని **363 చదరపు గజాల** విస్తీర్ణం స్థలంకు సరిహద్దులు: **ఉత్తరం:** హైదరాబాద్ నుండి శంకర్‌పల్లి 100 అడుగుల రోడ్డు, **దక్షిణం:** నిజంపేట్ సుక్కమ్మ భూమి, **తూర్పు:** లెస్సర్ యొక్క మిగిలిన భూమి (శ్రీమతి. పి. కవిత), **పశ్చిమం:** వెంకట్ మురికి భూమి.
సం/-
ఐ. శ్రీనివాస మూర్తి - అడ్వకేట్ & ఐపి అటార్నీ
విల్లా నెం.64, లక్ష్మీ ఎలైట్ విల్లాస్, వంపుగూడ, కాప్రా, సికింద్రాబాద్-500062.
మొబైల్: 85228 11197.